సిఎం విదేశీ పర్యటనకు ఎసిబి కోర్టు అనుమతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు ఎసిబి కోర్టు అనుమతించింది. అయితే, జులై ఆరు లోగా పాస్‌పోర్టును రిటర్న్ చేయాలని ఆదేశించింది. ఓటుకు నోటు కేసులో సిఎం తన పాస్‌పోర్టును ఎసిబి కోర్టుకు అప్పగించిన విషయం విదితమే. తాజాగా తాను విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు అనుమించాలనీ, పాస్‌పోర్టు ఇవ్వాలని ఎసిబి కోర్టును సీఎం అభ్యర్థించారు. ఆస్ట్రేలియా, దావోస్, సింగపూర్, స్విట్జర్లాండ్ దేశాల్లో పర్యటించనున్నట్టు తెలిపారు. అందుకోసం ఆరు నెలల పాటు పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. దీనికి ఎసిబి కోర్టు సమ్మతించింది. అయితే, జులై ఆరో తేదీ లోపు పాస్‌పోర్టును మళ్లీ అప్పగించాలని స్పష్టం చేసింది.

పిఎల్ఐ సబ్సిడీలను విడుదల చేయాలి

- కేంద్రానికి పలు కంపెనీల విజ్ఞప్తి

న్యూఢిల్లీ : మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించడానికి పలు తయారీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ప్రకటించిన మోడీ సర్కార్.. హామీలకు తగినట్లుగా చెల్లింపులు చేయడంలో విఫలం అవుతోంది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం కింద తమకు రావాల్సిన, పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను విడుదల చేయాలని ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలు ఫాక్స్‌కాన్, డిక్సన్ టెక్నాలజీస్ ప్రభుత్వాన్ని కోరిన వాటిలో ఉన్నాయి. ఈ రెండు కంపెనీలు మొత్తం రూ.700 కోట్ల సబ్సిడీలను చెల్లించాల్సి ఉంది. ఫాక్స్‌కాన్‌కు రూ.600 కోట్లు, డిక్సన్‌కు రూ.100 కోట్లు రావాల్సి ఉంది. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరినప్పటికీ.. ప్రోత్సహకాలు చెల్లించడం లేదని తెలుస్తోంది.

మహిళా ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు

- సిఎస్ శాంతి కుమారి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకంగా మహిళా ఏఐఎస్ అధికారులు స్వయంగా తనిఖీ చేసి, హాస్టళ్లలో రాత్రి బసచేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో 540 బాలికల సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయనీ, వీటిలో విద్యాప్రమాణాలు పెంచడంతో పాటు ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారం బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఐఏఎస్ మహిళా అధికారుల తనిఖీలపై గురువారం సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 540 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాల బాలికల హాస్టళు న్నాయనీ, వీటిలో తొలిదశలో 29 మంది అధికారులు సందర్శించి ప్రస్తుత పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తారని తెలిపారు. హాస్టళ్లలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు,వీటిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు ప్రతిపాదనలను అందచేస్తారని వివరించారు. ఈ తనిఖీల గురించి ఇప్పటికే సవివరమైన మార్గదర్శకాలను రూపొందించామని తెలిపారు. కామన్ డైట్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ తదితర అంశాలపై అధికారులు పరిశీలిస్తారని వెల్లడించారు. ఈనెల 25 లోపు తొలిదశ తనిఖీలు పూర్తవుతున్నాయని తెలిపారు. తొలిదశ తనిఖీలు ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌పై సవివరమైన సమీక్ష చేపడతామని చెప్పారు. తదుపరి అన్ని స్థాయిల ఐఎఎస్ అధికారులతో సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎస్‌సి అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

IN THE COURT OF THE MACT CUM HON'BLE CHIEF JUDGE CITY SMALL COURT, CITY CIVIL COURT, AT :: HYDERABAD
O.P.No. 2275 OF 2018

BETWEEN:
S.Yeshwanth(Minor) Rep., by Siddi Manaiah. **...Petitioner**
AND
K.Reddy Rapol and others.
...Respondents.

To,
Sukkala Narsimhulu S/o Sri Shanthaiah, Aged Major, Occ: Private Employee, R/o:Isnapur Village, patancheru Mandal, Sanga Reddy District.
...Respondent No.4.

Please take notice that the guardian of the minor petitioner has filed the above O.P. against you No.4 and other respondents for claiming compensation for the injuries sustained by the minor petitioner in the road accident which was occurred on 16.8.2018 at about 14.20 hrs at near in front of Ashtaha Power Company, IDA Pashamaila ram, by respondent's No.1 vehicle i.e., Tipper lorry bearing No.AP 28TA 0826. The said O.P. is posted to 27.01.2025 at 10.30 AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsel, failing which the matter will be decided on your obsence.
Hence this notice.

BY ORDER OF THE COURT
M. VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad, Ph: 7673904549 9330489999

దోపిడీ రహిత సమాజమే మా లక్ష్యం

- రాజకీయాల్లో విలువలు పాటించేది కమ్యూనిస్టులే
- నాయకుల మరణం కుటుంబానికే కాదు వామపక్షాలకు తీరనిలోటు
- అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయడమే వారికిచ్చే నివాళి
- అమరుల సంతాపసభలో వక్తలు

సభలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దోపిడీ రహిత సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రాజకీయాలు వ్యాపారమయంగా మారాయని అన్నారు. డబ్బు, ప్రలోభాలు, అధికార దాహం వంటివే కనిపిస్తున్నాయని చెప్పారు. రాజకీయాల్లో విలువలు పాటించేది కమ్యూనిస్టులేనని వివరించారు. అయితే విలువలు పాటించే కమ్యూనిస్టు నాయకుల మరణం ఆ కుటుంబానికే కాకుండా కమ్యూనిస్టు పార్టీలకు, సమాజానికి తీరనిలోటని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్, మఖ్దూంభవన్ ఆఫీసు మాజీ కార్యదర్శి డిఎస్ రామచంద్రరావు మరణించడం పట్ల సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. వారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బాలమల్లేష్, పోటు ప్రసాద్, రామచంద్రరావు సంతాప సభను సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు అమరుల చిత్రపటాలకు నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

కమ్యూనిస్టుల జీవితాలు త్యాగాలమయం : కూనంనేని

కమ్యూనిస్టు నాయకులుగా పనిచేసిన వారి జీవితాలు త్యాగాలమయమని అధ్యక్షత వహించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బాలమల్లేష్, పోటు ప్రసాద్, రామచంద్రరావు ఎన్ని ఇబ్బందులున్నా, బూర్జువా పార్టీల నాయకులు ప్రలోభాలకు గురిచేసినా వాటికి లోనుకాకుండా అంకితభావంతో పనిచేశారని చెప్పారు. అనేక రాజకీయ అవకాశాలు వచ్చినా కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారని వివరించారు. వ్యక్తిగత జీవితాన్ని వదిలేసి ప్రజల కోసం పనిచేశారని అన్నారు. విద్యార్థి, యువజన సంఘాలతోపాటు బీకేఎంయూ, బిసి హక్కుల సాధన సమితి నాయకునిగా బాలమల్లేష్ పనిచేశారని వివరించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జాతీయ సమితి సభ్యులుగా ఎదిగారని చెప్పారు. పోటు ప్రసాద్ ఖమ్మంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు. రామచంద్రరావు పార్టీ కార్యాలయంలో ఎంతో సౌమ్యుడిగా వ్యవహరించేవారని గుర్తు చేశారు. కార్యాలయానికి వచ్చే వారిని ఆప్యాయంగా పలకరించే వారని చెప్పారు. వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు.

ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను కాపాడుకోవాలి : కోదండరామ్

పార్టీలో ఈరోజు చేరితే తెల్లారేసరికి పదవులు కావాలనీ, డబ్బు సంపాదించాలన్న కోరిక రాజకీయ నాయకుల్లో పెరిగిందని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. ఏ పని ఎంత లాభం వస్తుందని బేరీజు వేసుకుంటున్నారని చెప్పారు. డబ్బు చుట్టూ తిరిగే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో డబ్బులే ప్రధానం కాదనీ, ప్రజలే ప్రధానమని ఆలోచించే కమ్యూనిస్టులు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. అలాంటి కమ్యూనిస్టులను కాపాడుకోవాలని చెప్పారు. సాటి మనిషి పట్ల ప్రేమతో, నిబద్ధతతో, ప్రజల సమస్యల పరిష్కారానికి తిరగడమే కమ్యూనిస్టు కార్యకర్తల లక్షణమని వివరించారు. ఆ లక్షణాలు కలిగిన వ్యక్తులు ప్రస్తుతం చనిపోతుండడం బాధకరమన్నారు. ఇలాంటి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని చెప్పారు. కార్యకర్తలు కూడా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆహార అలవాట్లపైన ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరముందన్నారు. బీపీ, షుగర్ లాంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ఉమ్మడిగా ప్రయత్నించాలని సూచించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన తర్వాతే ఆహారపు అలవాట్లలో మార్పులొచ్చాయని అన్నారు. అంతకుముందు జొన్నలు, రాగులతో ఆహారం తీసుకోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని గుర్తు చేశారు.

కమ్యూనిస్టులు ఏకం కావాలి... సమస్యలపై పోరాడాలి : జూలకంటి

కమ్యూనిస్టులు ఏకం కావాలనీ, ప్రజా సమస్యలపై బలమైన ఉద్యమాలను నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద దేశాల్లో కూడా వామపక్ష పార్టీల నాయకులు గెలుస్తున్నారని చెప్పారు. పెట్టుబడిదారీ విధానం రోజురోజుకూ పతనమవుతున్నదనీ,సోషలిస్టు విధానం బలపడుతున్నదని వివరించారు. సమసమాజం రావాలనీ, అసమానతలు లేని సమాజం కావాలని ఆకాంక్షించారు. దోపిడీ లేని సమాజం కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సంపద అందరికీ చేరాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాదంపై కమ్యూనిస్టులు కలిసి పనిచేయాలన్నారు. రాజకీయాలు వ్యాపారంగా మారాయని చెప్పారు. రాజకీయ పార్టీలు ఒక కుటుంబ లిమిటెడ్ కంపెనీల్లాగా మారాయనీ, ధనబలంతో అధికారంలోనికి వస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కూడా బలమైన ఉద్యమాలను నిర్మించేందుకు సిద్ధం కావాలని చెప్పారు.

కమ్యూనిస్టుల పునరేకీకరణ కావాలి : చాడ వెంకట్‌రెడ్డి

కమ్యూనిస్టుల పునరేకీకరణ కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి చెప్పారు. కమ్యూనిస్టులే దేశానికి భవిష్యత్తు అని అన్నారు. అన్ని ప్రాంతాలకూ కమ్యూనిస్టు పార్టీని విస్తరింపచమే అమరులైన నాయకులకు ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. ప్రస్తుత రాజకీయాల్లో విలువలు పడిపోయాయనీ, అంకితభావం లేదని, సేవా భావం అసలే లేదనీ, డబ్బే పాలిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని రాష్ట్రమే నిర్మిస్తుంది

- మంత్రి కోమటిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రీజినల్ రింగ్ రోడ్డును 2017-18లో ప్రారంభించినా, ఇప్పటిదాక ఒక్క పని కూడా ప్రారంభం కాలేదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి, తెలంగాణ అభివద్ధికి సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ఆర్‌ఆర్‌ఆర్‌ను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. రెండు బ్రిడ్జిలు కట్టి మేమే హైదరాబాద్ నిర్మాతలమని చెప్పుకు తిరగడం వారికే చెల్లిందని వాఖ్యానించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆర్అండ్‌బి, ఎన్‌హెచ్ఎఐ అధికారులతో ఆర్‌ఆర్‌ఆర్‌పై సమీక్ష చేశారు. పదేళ్లలో కేంద్రంతో మాకేం సంబంధమన్న రీతిలో వ్యవహరించారన్నారు దీనివల్ల రాష్ట్ర అభివృద్ధి వెనకబడ్డదని చెప్పారు. రాజకీయాల్లో ఈగోలకు తావులేదని స్పష్టం చేశారు. మనమంతా ప్రజల కోసం పనిచేస్తున్నామని, వారికి జవాబుదారిగా ఉండాలని చెప్పారు. ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు నిర్మాణం మొదట కేంద్రమే నిర్మిస్తుందని చెప్పారు. కానీ, ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో క్లారిటీ, కమిట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. దీంతో పనులు ఆలస్యం జరిగితే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం జరుగుతుందనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వమే ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని స్వయంగా నిర్మించాలని అనుకుంటున్నట్టు వివరించారు. ఈ రోడ్డును 6/8 లేన్స్‌లో ఎక్స్‌ప్రెస్ హైవే తరహా (ఢిల్లీ -ముంబయి ఎక్స్‌ప్రెస్ వే, ముంబయి-నాగపూర్ ఎక్స్‌ప్రెస్ వే, చెన్నై-కన్యాకుమారి ఎక్స్ ప్రెస్ వే, గుజరాత్ స్టేట్ రీజినల్ రింగ్ రోడ్డు) ప్రమాణాలతో ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం నిర్మించిందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫోర్త్ సిటీకి, ఎయిర్‌పోర్ట్‌కు కనెక్టివిటీ కల్పిస్తుందన్నారు. దీంతో ఆయా ప్రాంతాలు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, లాజిస్టిక్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్, రియల్ ఎస్టేట్ రంగాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి గుర్తుచేశారు. అన్ని అనుకున్నట్టుగా జరిగితే వచ్చే నెలలోనే టెండర్లు పిలుస్తామని చెప్పిన మంత్రి, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అలైన్‌మెంట్ అధ్యయనం కోసం స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటీ మొదటి సమావేశం ఇప్పటికే పూర్తయ్యిందని చెప్పారు. అంతేగాక రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. దీనికి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఆర్అండ్‌బీ స్పెషల్ సెక్రెటరీ దాసరి హరిచందనను నియమించినట్టు మంత్రి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల
పరిశీలన 95 శాతం పూర్తి

- మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన 95 శాతాన్ని పూర్తి చేసినట్టు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్ల గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను ఆయన ప్రారంభిస్తూ...ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu. telangana.gov.in కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలను ఫిర్యాదుదారుని మొబైల్‌కు మెసేజ్ ద్వారా తెలియజేస్తామన్నారు. గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళు తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని వివరించారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8 నాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయిందన్నారు. కామారెడ్డి, మహబూబ్‌నగర్ నల్లగొండ జిల్లాల్లో-98 శాతం, ములుగు, కరీంనగర్, సంగారెడ్డి, సిరిసిల్ల, మెదక్ జిల్లాల్లో-97శాతం, మహబూబాబాద్, జగిత్యాల, సిద్దిపేట, ఆసిఫాబాద్, జనగాం, రంగారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి, పెద్దపల్లి జిల్లాల్లో- 96 శాతం పరిశీలన పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇళ్ల నిర్మాణానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దృష్టి సారించాలని, అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇళ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మొదటి విడతలో నివాసస్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి చెప్పారు. రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టు వ్యవస్థ ఉండేదనీ, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించామన్నారు. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చున్నారు. చివరి లబ్దిదారుని వరకు ఇళ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతమ్ పాల్గొన్నారు.

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 14/2022

Between:-
కరి సత్య నారాయణరావు ...... వాది
V/s
ఆమతి పూర్ణ చందు .... ప్రతివాది

To
ఆమతి పూర్ణ చందు
S/o వెంకట కృష్ణారావు
Native by Inkollu
Now resident by Aarogya Hospital Near SBI, Main Road KALLURU(V),(MD) Khammam (Dist)

పై నెంబరు దావాలోని వాది మీపై Mortgage బాకీ రాబట్టు కొను నిమిత్తం దావా దాఖలు చేయగా, మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినాను జారీ కానందున, శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా మీహాజరు నిమిత్తం ది : 22-01-2025కు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టునందు ది:22-01-2025న ఉదయం గం.10:30 ని.లకు హాజరయ్యి మీ వాదనను దాఖలు చేసుకొనని ఎడల మీ పరోక్ష మున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియ పరచడమైనది.
వాయిదా :22-01-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
వాది తరుపు న్యాయవాది పర్చూరు
సెల్ : 9440638201

Before The District Consumer Disputes Redressal Commission : Nellore, A.P.
E.A.No. 29 / 2022
C.C.No. 75 / 2018
1. Komu Anbu Thanabal
2. Thangamalar Anbu
- Petitioners / Complainants
Vs
1. **Khaitan Electrical Ltd.,** Rep. by its Managing Director, Hyderabad.
and another
- Respondents / Opposite Parties

Notice to 1st Respondent
Khaitan Electrical Ltd.,
Rep. by its Managing Director, A-13, Co-operative Industries Estate, Bala Nagar, Hyderabad, 500 037,
(Bala Nagar Police Station Limits)

పై నెంబరున పిటిషనర్లు / కంప్లయినెంట్స్ సి.సి.నెం.75/2018 లో ఇచ్చిన ఆర్డర్‌ను అమలు చేయమని కోరుతూ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో మీపై ఇ.ఎ.నెం.29/2022 ను దాఖలు చేసియున్నారు. సదరు ఇ.ఎ.నెం.29/2022 లో మీకు నోటీసు నిమిత్తం **తే20-01-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎండి. రహీమ్‌ఖాన్, ఎం.బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్లు / కంప్లయినెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT VIZIANAGARAM
ACP NO : 45/2023

BETWEEN :
M/s Sri Subhanga Chits Pvt. Ltd., Viziangaram Branch, Rep by its Branch Manager ....DISPUTANT
AND :
SUBSCRIBER
Penumatsa Sridevi & Others
GAURANTORS
OP1) Penumatsa Seeta Rama Raju S/o Subba Raju (Late) Plot No.108, F-3, Shirisha Residency, Sramika Nagar, Moulali Post, Moulali, Hyderabad - 500040....OPPONENTS
Date of Hearing 25/01/25
NOTICE

పై నంబరు దావా మీ నుండి దావా సొమ్ము మరియు ఖర్చులు రాబట్టుకొనే నిమిత్తం పై ఆర్బిట్రేటర్ వద్ద వాది దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో **తే.25-01-2025ది మ॥ 12.30 గం॥లకు** పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా లాయరు ద్వారా గాని హజరై మీ వాదన తెలియజేసుకోవలెను. లేని యెడల ఆర్బిట్రేట్ వారు దావా మీ పరోక్షమునే తీర్మానించపరుగని యిందుమూలంగా తెలియజేయడమైనది.

బ్రాంచి మేనేజర్
శ్రీ శుభాంగ చిట్స్ (ప్రై) లిమిటెడ్

సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించిన జిల్లా జడ్జి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సిద్దిపేట జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, జడ్జి స్వాతి రెడ్డి గురువారం సందర్శించారు. పాఠశాలలో బుధవారం విద్యార్థులను పిడి చితకబాదడం, ఆస్పత్రిలో చికిత్స చేయించిన విషయాన్ని తెలుసుకొని పాఠశాలను సందర్శించినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన సంఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిడి వ్యవహరించిన తీరును విద్యార్థులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అరగంట ఆలస్యమైనందుకు తమను పిడి కొట్టాడని తెలిపినట్టు వివరించారు. ఇది మొదటిసారి జరిగిందని, మాకు పిడి వాసు అవసరం లేదని విద్యార్థులు తేల్చి చెప్పినట్టు జడ్జి తెలిపారు. అదేవిధంగా హాస్టల్ పరిసరాలను జడ్జి పరిశీలించారు. స్నానాల గదులు, మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు తెలపనున్నట్టు చెప్పారు. సంఘటన వివరాలను విద్యార్థుల నుంచి దరఖాస్తు ద్వారా స్వీకరించారు.

విద్యార్థితో మాట్లాడుతున్న జిల్లా జడ్జి

వైద్య విద్యార్థికి భీంహ్యాండ్ ఫౌండేషన్, టిజిఒ చేయూత

హైదరాబాద్ బ్యూరో : కాకతీయ మెడికల్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న సంగారెడ్డి జిల్లాకు చెందిన వైద్య విద్యార్థి ప్రవీణ్‌కుమార్‌కు భీం హ్యాండ్ ఫౌండేషన్, టిజిఒ కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు చేయూత అందించారు. గురువారం హైదరాబాద్‌లోని టిజిఒ భవన్‌లో ఆ సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి శ్యామ్ చేతుల మీదుగా చెక్కు రూపంలో రూ.45 వేలను ఆ విద్యార్థికి అందజేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా కాలేజీ ఫీజులను చెల్లించలేకపోతున్నామనీ, సహాయం చేయాలని ఆ విద్యార్థి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన బీం హ్యాండ్ ఫౌండేషన్ అధ్య క్షులు శంకర్, కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ ఉద్యోగులు సహాయం చేసేందుకు ముందు కొచ్చారు.

రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్

- మిగులు విద్యుత్ ఇతర రాష్ట్రాలకు పంపిణీ
- పాలమూరును అన్నపూర్ణ జిల్లాగా మారుస్తాం..
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, అయినప్పటికీ మిగులు విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు పంపిణీ చేసి రాష్ట్ర రైతాంగానికి ప్రయోజనం చేకూరుస్తామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో రూ.23.30 కోట్లతో రెండు విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం, ఏడింటికి గురువారం శంకుస్థాపన చేశారు. 50 మంది రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాలమూరు-రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మారుస్తామని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్పిడి, స్తంభాలు మార్చడానికి ఇప్పటికే రూ.45 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. జనవరి 26 నుంచి అర్హులైన ప్రతి రైతుకూ ఎకరాకు ఏడాదికి రూ.12వేలు రైతు భరోసా ఇస్తామన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కూడా అదే రోజు ప్రారంభిస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఇంకా కాని వారుంటే అందరికీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు చెప్పారు. ఉచిత విద్యుత్‌ను అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకూ ఇస్తామని చెప్పారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఐదేండ్లలో లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి మాట్లాడుతూ.. రైతులకు

విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

Canara Bank A Government of India Undertaking
Syndicate

బంజారా హిల్స్-II (13006)
రీజినల్ ఆఫీసు: హైదరాబాద్ నార్త్, నం.3-5-168/1234, 1వ అంతస్తు, శాంతి టాకీస్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029.

సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొనుట.

టు, 1. మెసర్స్ సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) సి-9, 2వ అంతస్తు, బంజారా గార్డెన్స్ అపార్టుమెంట్, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. 2. శ్రీ చల్లా రమేశ్ తండ్రి నాంచారయ్య చల్లా, 2-127, అమెరికన్ హాస్పిటల్ ప్రక్కన, కొండాపల్లె, విటిపి: కొండపల్లె, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521228. మొబైల్ నం.: 9949259411, డైరెక్టర్. 3. ఇంజేటి రూప భర్త సునీల్, గంధం రెసిడెన్సీ భవన్-3, న్యూ బోయెన్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500011. మొబైల్: 9133877930, డైరెక్టర్. 4. రాజేశ్వరి బాతెల్ కంకిపాటి భర్త బాబాజి, ఇ.నం.: 29-140/2/5, ప్లాట్ నం.59 పైన, సర్వే నం. 325/1, దినకర్ నగర్, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి సర్కిల్, మల్కాజిగిరి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500056. మొబైల్ నంబరు: 7013182438 హామీదారు & తాకట్టుదారు.

విషయం: ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "చట్టం"గా పేర్కొనబడును) యొక్క సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించు ప్రకటన- మెసర్స్ సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్.

సార్ఫసీ రూల్స్ యొక్క రూల్ 8(6)తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(8) క్రింద, ఈ నోటీసు ను ఇందుమూలంగా జారీచేయుటకు చట్టం క్రింద, కెనరా బ్యాంక్, బంజారాహిల్స్-2 బ్రాంచి 13006, హైదరాబాద్, తెలంగాణ (ఇందు తదుపరి "సెక్యూర్డ్ క్రెడిటర్"గా పేర్కొనబడుతుంది) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారున్ని నియమించుట జరిగింది., మీ ఇందరికి దిగువ విధంగా తెలియజేయబడుచున్నది:

రుణగ్రహీత ఫర్మ్ **మెసర్స్ సిక్కోలు ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధులు శ్రీ చాల్లా రమేశ్, శ్రీమతి ఇంజెటి రూప (డైరెక్టర్లు) మరియు శ్రీమతి రాజేశ్వరి బాతేల్ కంకిపాటి (హామీదారు & తాకట్టుదారు)**లను, సదరు నోటీసులు స్వీకరణ తేదీ నుండి **60 రోజుల్లోగా** మొత్తాలు **రూ.1,23,27,214.70 పై.లు (రూపాయలు ఒక కోటి ఇరువై మూడు లక్షల ఇరువై ఏడు వేల రెండు వందల పద్నాలుగు మరియు డెబ్బై పైసలు మాత్రమే)**లను మరియు దానిపై చూపిన వడ్డీతోసహా చెల్లించవలసిందిగా డిమాండ్ చేస్తూ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద **తేది: 31.07.2023 నాటి డిమాండ్ నోటీసు** జారీచేశారని దయచేసి గమనించగలరు. అప్పటి నుండి, రుణగ్రహీతలు/సంస్థ, తాకట్టుదారులు & హామీదారు (పై పేర్కొన్న పేరుగల వారు), పై సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, అధీకృత అధికారి, చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద **తేది: 07.10.2023 నాటి స్వాధీనతా ప్రకటనలో** వివరించిన సెక్యూర్డ్ అసెట్స్‌ను సదరు **లాంఛనప్రాయం/ భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.** తదుపరి, సదరు లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనతా ప్రకటనలు **10.10.2023న మన తెలంగాణ (తెలుగు) మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)** దినపత్రికల్లో ప్రచురించబడినవి.

సార్ఫసీ రూల్స్ యొక్క రూల్ 8(6)తో చదువబడే సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాలతో అనుసరించి, మీరందరికి సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు మరియు రిక్లెయించేసుకొనుటకు ఇందుమూలంగా చివరిసారిగా మరియు చివరి అవకాశం ఇవ్వడమేమనగా, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల్లోగా ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటర్ స్వాధీనంచేసుకొన్న ఆస్తిని, **04.01.2025** నాటికి చెల్లించాల్సిన బకాయి **రూ.1,57,32,584.50 పై.లు (రూపాయలు ఒక కోటి యాభై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల ఎనభై నాలుగు మరియు యాభై పైసలు మాత్రమే)**లను ప్లస్ దానిపై తగిన వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలన్నింటితోసహా పూర్తిగా చెల్లించుట ద్వారా, విడిపించుకోగలరు. విఫలంచెందినట్లైతే, చట్టం క్రింద సెక్యూర్డ్ అసెట్స్‌ను విక్రయించుటకు, దిగువ పేర్కొన్న విధానాలలో ప్రత్యేకించి ఒక దిన పత్రికలో ప్రచురించుట ద్వారా చట్టం క్రింద అమ్మకపు ప్రకటన జారీచేయుట జరుగుతుంది.

1) కొనుగోలుచేయు ఆస్తుల్లో స్వభావ సెక్యూర్డ్ అసెట్స్ లేదా ఆసక్తిదారులతో లావాదేవీలు జరుపి వ్యక్తుల నుండి కొటేషన్లు పొందుట ద్వారా; లేదా 2) పబ్లిక్ నుండి కొటేషన్లు ఆహ్వానించుట ద్వారా; లేదా 3) ఇ-వేలం విధానం తోసహా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా; లేదా 4) ప్రైవేట్ ట్రీటీ ద్వారా.

స్థిరాస్తి వివరణ: శ్రీమతి బి.కె. రాజేశ్వరి పేరున అనగా., శ్రీమతి ఇంజెటి రూప డైరెక్టర్ యొక్క అత్తమ్మ పేరు ఉన్న ఆస్తి, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్, నేరేడ్‌మెట్, దినకర్ నగర్ వద్దగల 960చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో సర్వే నం.325/1, 276.0చ.గ.లు లేదా 230.73చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.59 పై నం. 29-1407/2/5 గల ఇంటి ఆర్ఇఎం. **సరిహద్దులు: ఉత్తరం వైపు:** పొరుగు వారి ల్యాండ్, **దక్షిణం వైపు:** రోడ్డు, **తూర్పు వైపు:** ఇంటి నం. 28-143/60, **పడమర వైపు:** ఇంటి నం.28-143/58.

చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం, దినపత్రికల్లో అమ్మకపు ప్రకటన ప్రచురణ తేదీకి ముందు ఏ సమయమునైనా, సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు మీకు అవకాశం ఉంటుంది, విఫలంచెందిన ఏదైతే, చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం తాకట్టుపెట్టిన ఆస్తిని విడిపించుకొనుటకు మీకుగల హక్కులు రద్దుఅవుతాయి. సదరు చట్టం/ లేదా ఏదేని ఇతర చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులోగల ఏవేని ఇతర హక్కులకు పక్షపాతంలేకుండా ఈ ప్రకటనను జారీచేశారు.

తేది: 04.01.2025, ప్రదేశం: హైదరాబాద్. **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**

82 ప్రశ్నలు... అడిగిందే అడిగారు

- ఎసిబి అధికారులే ఇబ్బంది పడ్డారు
- ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళతా : కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తనపై కాంగ్రెస్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుకు సంబంధించి అవినీతి నిరోధక శాఖకు చెందిన విచారణ అధికారులు అడిగిందే అడుగుతూ 82 ప్రశ్నలు వేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కొత్తగా అడిగేందుకు ఏమి లేక విచారణ అంతా పాడిందే పాడురా అన్నట్టు అడిగిందే అడుగుతూ సాగిందని ఆయన ఎద్దేవా చేశారు. కేసులో పస లేదనే విషయం ఎసిబి అధికారులకు తెలుసనీ, సిఎం రేవంత్ రెడ్డి తనపై బలవంతంగా పెట్టించిన కేసని ఎసిబి అధికారులు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎసిబి విచారణ అనంతరం గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్లలో కెసిఆర్ నాయకత్వంలో నిబద్ధతతో ఒక పద్ధతిగా ఒక్క పైసా అవినీతి లేకుండా పని చేసినట్టు ఎసిబికి తెలిపానని ఆయన వెల్లడించారు. అందుకే భయపడను..తలవంచను... బాధపడను అని స్పష్టం చేశారు. భారతదేశానికే మొదటిసారి వచ్చిన ఫార్ములా ఇ-రేస్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఉంటే పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ప్రపంచపటంలో ఈ నగరానికి స్థానం కల్పించాలని ఆశించినట్టు తెలిపారు. అవినీతి వంటి గలీజు పనులు రేవంత్ రెడ్డి చేస్తారే గానీ, తమకు ఆ గతి పట్టలేదని విచారణలో కుండబద్ధలు కొట్టినట్టు చెప్పానన్నారు. తనను ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వచ్చి సహకరిస్తానని చెప్పారు. ఇలాంటి వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటాం గానీ, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి ప్రశ్నించకుండా ఆగే ప్రసక్తే లేదని వ్యాఖ్యానించారు.

కెటిఆర్‌ను విచారణకు తీసుకువెళుతున్న పోలీసులు

తాను జైలుకెళ్లిన రేవంత్, తనలాగే అందరినీ జైలుకు పంపాలని సిఎం రేవంత్ రెడ్డి ఆశిస్తున్నారని కెటిఆర్ విమర్శించారు. విదేశాలకు వెళ్లి పెట్టుబడులను తెచ్చిన వాడిగా తనకు విదేశాల నుంచి మరిన్ని పెట్టుబడులు రావాలనీ, హైదరాబాద్ ప్రతిష్ట మరింత పెరగాలని ఆశ ఉందని తెలిపారు. రేవంత్ రెడ్డిలాగా తాము రూ.50 లక్షలతో దొరికిన దొంగలం, లుచ్ఛాపనులు చేసినోళ్లం కాదన్నారు. సిఎంకు భయపడేటోళ్లు బిఆర్ఎస్ పార్టీలో గానీ, రాష్ట్రంలో గానీ ఎవరు లేరన్నారు.

రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎవరూ చూడటం లేదని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ఏడాది గడిచినా సిఎంను ఎవరూ దేఖకపోతే తానేమి చేయాలని ఎద్దేవా చేశారు. కనకపు సింహాసనమున శునకం కూర్చుండబెట్టినా... దానికి కనకపు సింహాసనపు బుద్ధి రాదని పెద్దలు ముందే చెప్పారని చురకలంటించారు. ఏసీబీ విచారణ సంగతి తాను చూసుకుంటాననీ, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ హామీల అమలులో వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని సూచించారు. 'అదొక లొట్టపీసు కేసు, లొట్టపీసు ముఖ్యమంత్రి' అని తీసిపారేశారు. అందరి దయ, ఆశీర్వాదంతో పోరాడుతామని తెలిపారు.

మళ్లీ పిలిచారా?

ఎసిబి విచారణకు మళ్లీ పిలిచారా? ఎప్పుడు రమ్మన్నారు? అని మీడియా అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పందించారు. మళ్లీ విచారణ ఉంటుందా? ఉంటే ఎప్పుడుంటుంది? వారి దగ్గర ప్రశ్నలేమున్నాయి? సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా ప్రశ్నలు పంపిస్తే పిలుస్తారమే అని బదులిచ్చారు. ఎన్నిసార్లు పిలిచినా తాను విచారణకు వెళతానని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్రజాక్షేత్రంలోకి వెళదామని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు.

వృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

- కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్
- ఎస్‌వికెలో 'రజక వృత్తి ఆధునీకరణ-ఉపాధి కల్పన'పై సదస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సదస్సులో మాట్లాడుతున్న శ్రీకాంత్‌గౌడ్

తెలంగాణలో వృత్తి దారులందరినీ ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్ అధ్యక్షతన 'రజక వృత్తి ఆధునీకరణ, ఉపాధి కల్పన' అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల వృత్తుల ఆధునీకరణ-ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. వృత్తులను అభివృద్ధి పరిచి ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేయబోతుందని చెప్పారు. బిసి కమిషన్ సభ్యులు బాల లక్ష్మి మాట్లాడుతూ.. రజకుల ఆత్మగౌరవం, విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రజక వృత్తులపై జరుగుతున్న కుల వివక్షత, అవమానాలను అరికట్టడానికి తగిన రక్షణ చట్టాలు అవసరమని చెప్పారు.

రజక ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్, తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య తీర్మానం ప్రవేశపెడుతూ.. రజక వృత్తిదారులకు రుణాలు అందించాలని, ఉపాధి కల్పనకు మేకనైజ్ లాండ్రీలు ఏర్పాటు చేయాలని, ఉచిత విద్యుత్ పాత బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవి.రమణ, ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాలకృష్ణ, సి మల్లేష్, మరియాల గోపాల్, జ్యోతి ఉపేందర్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఎస్ సుభద్ర చిట్యాల మంజుల, పాయిరాల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో ఏదైనా సాధించగలం

- స్పిక్‌మాకే వ్యవస్థాపకులు డాక్టర్ కిరణ్ సేథ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఏకాగ్రతతో సాధన చేస్తే ఎటువంటి లక్ష్యాలనైనా సులువుగా సాధించవచ్చుని, మనకు వారసత్వంగా సంక్రమించిన ఉచ్వాస, నిశ్వాస పద్ధతులను రోజువారీ, అంతరాయం లేకుండా ఆచరించాలని స్పిక్ మాకే వ్యవస్థాపకులు, ఐఐటీ ఢిల్లీ పూర్వ ఆచార్యులు డాక్టర్ కిరణ్ సేథ్ గీతం విద్యార్థులకు ఉద్బోధించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'వారసత్వ ప్రతిధ్వనుల'పై గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లోని గీతం యూనివర్సిటీలో విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆధునిక అభ్యాస, పరిశోధనా పద్ధతులను ఏకీకృతం చేస్తూ పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన జ్ఞాన సంపదను అర్థం చేసుకోవడం, విలువైనదిగా భావించడం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పాశ్చాత్య పరిశోధనా పద్ధతుల పట్ల సమతుల్య దృక్పథం ప్రాముఖ్యతను వివరిస్తూ, మన దేశం ప్రపంచానికి అందించే లోతైన వారసత్వాన్ని గుర్తిస్తూనే, పశ్చిమ దేశాల్లోని ఉత్తమమైన వాటిని నేర్చుకోవాలని సూచించారు. మన వారసత్వం ఔచిత్యాన్ని గురించి ఆలోచించడానికి విద్యార్థులు సమయాన్ని కేటాయించాలని, సాంస్కృతిక మూలాల నుంచి విడిపోవడానికి దారితీసే ఆచారాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న ఈ ప్రపంచంలో, డాక్టర్ సేథ్ ఏకాగ్రత, బుద్ధిని పెంపొందించడానికి ఆచరణాత్మక శ్వాస వ్యాయామాలను (ఉచ్వాస, నిశ్వాసాలు) సాధన చేయించారు. కళల ద్వారా లోతుగా ప్రభావితమైన ఐన్ స్టీన్, స్వామి వివేకానంద, రామానుజం వంటి విజయవంతమైన వ్యక్తుల ఉదాహరణలను ఉటంకిస్తూ, డాక్టర్ సేథ్ శాస్త్రీయ సంగీతం, అభిజ్ఞా వికాసం మధ్య సమాంతరాలను కూడా చూపించారు. ఈ శ్వాస అభ్యాసాన్ని దేశంలోని ప్రతి విద్యార్థి వద్దకు ఓ ఉద్యమంలా తీసుకెళ్లాలని సూచించారు. తొలుత గీతం యూనివర్సిటీ (హైదరాబాద్) అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వీఆర్ శాస్త్రి తదితరులు డాక్టర్ కిరణ్ సేథ్‌ను స్వాగతించి సత్కరించారు.

ఆకట్టుకున్న తోలుబొమ్మలాట

స్పిక్ మాకే సౌజన్యంతో గురువారం నిర్వహించిన 'లెదర్ పప్పెట్రీ థియేటర్' (తోలు బొమ్మలాట) గీతం విద్యార్థులను విశేషంగా ఆకర్షించి, వారిలో నూతనోత్తేజాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లాలోని నిమ్మలకుంటకు చెందిన సింధే హనుమంతరావు నేతృత్వంలోని కళాకారుల బృందం ఈ సంప్రదాయ ప్రదర్శనను గణేశుని ప్రార్థనతో ఆరంభించి, రామాయణంలోని సుందరకాండను ప్రదర్శించింది. ఈ ఆకర్షణీయమైన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

చెరువుల ఆక్రమణలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

- కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లవాని కుంట, ధర్మోజికుంటలో ఇటీవల అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు ఇటీవల ఆ చెరువులను సందర్శించారు. అయినప్పటికీ అక్రమ నిర్మాణాలు ఆగకపోవడంతో మళ్లీ మీడియాలో కథనాలు వచ్చాయి. దీనికి స్పందించిన హైడ్రా కమిషనర్ గురువారం ఆక్రమణలు జరిగిన ఆ రెండు చెరువులను స్వయంగా పరిశీలించారు. చెరువులో నిర్మిస్తున్న అక్రమ ప్రహరీ గోడలు, ఇతర నిర్మాణాలను గురించి స్థానిక అధికారులను అడిగి వివరాలు సేకరించారు. 111 జిఒ పరిధిలోని చెరువులు కుంటల్లో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు ఎంత పెద్ద వారైనా వదిలిపెట్టబోమని కమిషనర్ స్పష్టం చేశారు. పరిశీలించిన వారిలో ఆయనతో పాటు ఇరిగేషన్ అధికారి మౌనిక, ఆర్ఐ కృష్ణ, తదితరులు ఉన్నారు.

అధికారుల నుండి వివరాల సేకరిస్తున్న హైడ్రా కమిషనర్

తిలక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నవతెలంగాణ యాజమాన్యం, జర్నలిస్టులు

నవతెలంగాణ విలేకరి 'తిలక్' సేవలు విలువైనవి

- ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు, యాజమాన్యం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) హనుమకొండ జిల్లా కోశాధికారి, శాయంపేట నవతెలంగాణ విలేకరి బాల్నె తిలక్ సేవలు అమూల్యమైనవని, ఆయన మృతి ఫెడరేషన్‌కు, నవతెలంగాణ కుటుంబానికి తీరని లోటని టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, నవతెలంగాణ మొఫషియల్ ఇన్‌చార్జి గుత్తా వేణుమాధవ్‌రావు, ఫెడరేషన్ హన్మకొండ, వరంగల్ అధ్యక్షులు టివి రాజు, పోడేటి అశోక్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా శాయంపేటలో బాల్నె తిలక్ సంస్మరణ దినం సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిలక్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. తిలక్ కుటుంబానికి నవతెలంగాణ పత్రిక ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

తిలక్ కుటుంబానికి ఆర్థిక సాయం

తిలక్ కుటుంబానికి నవతెలంగాణ పత్రిక సిబ్బంది సేకరించిన ఆర్థిక సాయాన్ని మేనేజర్ బి. దేవేందర్‌రావు, మొఫషియల్ ఇన్‌చార్జి గుత్తా వేణుమాధవ్‌రావు, స్టాఫ్ రిపోర్టర్ బొక్కా దయాసాగర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, హన్మకొండ జిల్లా కార్యదర్శి పొలిమెర గోపాల్, ములుగు జిల్లా అధ్యక్షులు, ములుగు జిల్లా విలేకరి పిట్టల మధు, జయశంకర్-భూపాలపల్లి జిల్లా విలేకరి ఎర్రం సతీష్, నర్సంపేట నియోజకవర్గ విలేకరి పోడేటి అశోక్, నవతెలంగాణ సిబ్బంది జె మహేష్, జి శ్రీనివాస్, ప్రశాంత్, పాషా, కె ప్రభాకర్, ఎస్ రంగారావు, జి రాజిరెడ్డితోపాటు తదితర విలేకర్లు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులపై అక్రమ కేసు కొట్టివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులపై ఢిల్లీలో అక్రమంగా నమోదు చేసిన కేసును న్యాయస్థానం కొటేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, కేరళ ఎంపీ వి శివదాసన్ సహ 10 మంది నిందితులను 11 సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత గురువారం ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా తేల్చింది. నిర్దోషులుగా విడుదలైన వారిలో కేరళ రాజ్యసభ సభ్యులు, అప్పటి ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వి. శివదాసన్ సహా, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర తొలి అధ్యక్షుడు మూడ్ శోభన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నూర్ మహమ్మద్, పగడాల లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి మందుల ఉపేదర్, ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ, మాజీ నాయకులు శత్రుప్ ఘోష్, జెఎన్‌యూ మాజీ నాయకులు ఎన్. రాహుల్ ఉన్నారు. ఈ కేసులో ఆచూకీ తెలియని పద్నాలుగు మందిపై దర్యాప్తు చేయాలని రోజ్ అవెన్యూ కోర్టు ఆదేశించింది. కేరళ హౌస్ హింస కేసులో పది మంది నిందితులను నిర్దోషులుగా ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో వారు విడుదలయ్యారు. పది మంది నిందితులు నేరం చేశారని నిరూపించలేమని కోర్టు పేర్కొంది. నిర్దోషులుగా విడుదలైన వారిలో 10 మంది ఉన్నారు. 2013లో సోలార్ కుంభకోణం సందర్భంగా కేరళ హౌస్ వద్ద ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ దిష్టిబొమ్మను దహనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులపై ఈ కేసు నమోదైంది. అక్రమంగా 14 రోజులు తీహార్ జైల్లో ఉంచారు. కేరళ హౌస్ భవనంలోని కార్ పోర్చ్‌పై దిష్టిబొమ్మను తగలబెట్టి, దానికి నిప్పు పెట్టడానికి ప్రయత్నించడం వంటి ఆరోపణలపై నిందితులు విచారణను ఎదుర్కొన్నారు.

రౌస్ అవెన్యూలోని స్పెషల్ కోర్ట్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో 24 మంది నిందితుల్లో ఇప్పటివరకు 10 మందిపై మాత్రమే విచారణ జరిగింది. కేరళ హోం కార్యదర్శి బిశ్వనాథ్ సిన్హా సహ సాక్షులు కోర్టు ముందు హాజరయ్యారు. అయితే, నిందితులు చాలా సంవత్సరాల వయస్సు గలవారు కాబట్టి వారిని గుర్తించలేకపోయానని సిన్హా వాంగ్మూలం ఇచ్చారు. ఈ సంఘటన జరిగినప్పుడు బిశ్వనాథ్ సిన్హా కేరళ హౌస్ అదనపు రెసిడెంట్ కమిషనర్‌గా ఉన్నారు. ఈ కేసులో నిందితుల తరపున న్యాయవాదులు సుభాష్ చంద్రన్ కెఆర్, కృష్ణ ఎల్ఆర్ వాదనలు వినిపించగా, ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిషేక్ వాదనలు వినిపించారు.

కెటిఆర్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఫార్ములా ఇ-రేసు అక్రమాలపై ఎసిబి నమోదు చేసిన కేసులో తెలంగాణ మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కెటిఆర్) దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ విషయంలో కెటిఆర్ న్యాయవాది గురువారం చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ కేసు విచారణను ఈనెల 15న చేపడతామని పేర్కొంది. ఈ నెల 7న తెలంగాణ హైకోర్టు తాను దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ అదే రోజు కెటిఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన తరపు న్యాయవాది మోహిత్ రావు సుప్రీంకోర్టులో మొత్తం 430 పేజీలతో కూడిన పిటిషన్ దాఖలు చేశారు. తమ క్వాష్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో ఊరట దక్కలేదని, అందువల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 136 ప్రకారం ఈ పిటిషన్‌ను దాఖలు చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. తన పిటిషన్‌పై హైకోర్టులో ప్రొసిడింగ్స్‌ను రద్దు చేయమని కోరితే అందుకు న్యాయస్థానం అంగీకరించలేదని తెలిపారు. అందువల్ల హైకోర్టు తీర్పును రద్దు చేసేలా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. కాగా ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బుధవారం కెటిఆర్ తరపు న్యాయవాది మోహిత్ రావు రిజిస్ట్రార్ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని ప్రొసిడింగ్స్ ప్రకారం రిజిస్ట్రార్ సీజేఐకు నివేదించగా.. ఈ అభ్యర్థన ఆధారంగా సిజెఐ ఈ కేసు విచారణను ఈ నెల 15వ తేదిని కేటాయిస్తూ జాబితాలో లిస్ట్ చేశారు. అయితే... గురువారం ఈ విషయాన్ని మరోసారి కెటిఆర్ తరపు సీనియర్ న్యాయవాది రాజీవ్ షిడ్ ఖర్, న్యాయవాది మోహిత్ రావులు సిజెఐ బెంచ్ ముందు మెన్షన్ చేసి తక్షణ (శుక్రవారం) విచారణకు విజ్ఞప్తి చేశారు. అయితే దీనిపై స్పందించిన సిజెఐ... అత్యవసర విచారణకు నిరాకరించారు. ఇప్పటికే కేసు విచారణకు 15వ తేదీని కేటాయించామని తెలిపారు. ఇదే సందర్భంలో తెలంగాణ తరపు స్టాండింగ్ కౌన్సిల్ సైతం పిటిషనర్ విజ్ఞప్తిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన సిజెఐ... 15వ తేదినే విచారణ చేపడతామని పేర్కొన్నారు.

టాటా ప్లే కొత్త ప్యాక్‌ల క్యాంపెయిన్

హైదరాబాద్ : డైరెక్ట్ టు హోమ్ (డిటిహెచ్) సేవల సంస్థ టాటా ప్లే తాజాగా కొత్త ఏడాది, పంటల, పండగల సీజన్‌ను పురస్కరించుకుని 'సిర్ఫ్ లగే మెహంగా' సరికొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. కుటుంబంలోని ప్రతి సభ్యుని ఎంపికలకు అనుగుణంగా అన్ని విభాగాల్లో బడ్జెట్ ఫ్రెండ్లీతో అధిక నాణ్యతతో కూడిన వినోద అనుభవాన్ని తెలుగు సూపర్ వాల్యూ ప్యాక్‌తో అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ ప్యాక్‌లో రూ.255 నుంచి ప్యాకేజీలు ప్రారంభమవుతాయని తెలిపింది.

సమగ్ర వాఙ్మయ మూర్తి పింగళి లక్ష్మీ కాంతం

ప్రజాశక్తి కల్చరల్

విమర్శ నాటకం పరిశోధన వ్యాసం అన్ని సాహితీ ప్రక్రియలలో అపార ప్రజ్ఞా వంతుడు పింగళి లక్ష్మీ కాంతం సమగ్ర వాఙ్మయ మూర్తి అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మన్ డాక్టర్ ఆయాచితం శ్రీధర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణ లోఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపంలో భాగంగా పింగళి లక్ష్మీ కాంతం యాది లో సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ ఆయాచితం శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కృష్ణా జిల్లాలోని గ్రామంలో జన్మించిన పింగళి లక్ష్మీ కాంతం రేపల్లె లో ప్రాథమిక విద్య పూర్తి చేసి మచిలీ పట్నం చెన్న పట్నం లలో ఉన్నత విద్య అభ్యసించి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా తెలుగు భాషాఅభివృద్ధికి విశేష కృషి చేశారు అని చెప్పారు అయన రచించిన ఆంధ్ర సాహిత్య చరిత్ర పరిశోధకులుకు దారి దీపం వంటిదని అభివర్ణించారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో సినీ నిర్మాత రామ సత్యనారాయణ,కళా పోషకుడు పిఎస్ అర్ మూర్తి గాయని వరలక్ష్మి పాల్గొన్నారు

మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగాల కుదింపు

- కొత్త ఏడాదిలో టెకీల్లో ఆందోళన

న్యూఢిల్లీ : గ్లోబల్ దిగ్గజ టెక్నాలజీ కంపెనీ మైక్రోసాఫ్ట్ కొత్త ఏడాదిలో తమ ఉద్యోగులను తీవ్ర కలవరానికి గురి చేస్తోంది. ఆ సంస్థలో ఉద్యోగులను తొలగించనున్నట్లు వెల్లడించింది. కరోనా తర్వాత వేగంగా పుంజుకున్న ఐటి రంగంలో తమ ఉద్యోగాలకు డోకా లేదని భావించిన వారికి ఇది ఆందోళనకర అంశమే. ఈ కొత్త ఏడాది 2025లో ఉద్యోగాల కోతల కసరత్తును ప్రారంభించినట్లు రిపోర్టులు వస్తోన్నాయి. ఇటీవలి వరకు ఆర్థిక మాంద్యం, ఖర్చుల నియంత్రణ, ఎఐ సాకులతో సిబ్బందికి ఎసరు పెట్టిన టెక్నాలజీ కంపెనీలు.. తాజాగా ప్రతిభ లేని వారిని ఇంటికి పంపిస్తున్నామని కొత్త పాటను అందుకున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా ఇదే తరహా ప్రకటన చేసింది. తమ కంపెనీలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిలో కొంత మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు మైక్రోసాఫ్ట్ వర్గాలు వెల్లడించాయని అంతర్జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో టెక్, ఐటి రంగంలోని ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళన మొదలయ్యింది.

మైక్రోసాఫ్ట్‌లో మెరుగైన పనితీరు కనబరిచిన ఉద్యోగులను ప్రోత్సహిస్తామని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు, వృత్తి జీవితంలో ఎదిగేందుకు తోడుంటామని.. కానీ పని చేయని వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. మెరుగైన పనితీరు చూపించే వారి సంఖ్యను పెంచుకునే ప్రయత్నంలో భాగంగా కొంత మందిపై వేటు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాయి. కంపెనీలోని మొత్తం ఉద్యోగుల్లో సుమారు 1 శాతం మందిని తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ సంస్థ 2023లోనూ దాదాపు 10,000 మంది ఉద్యోగులను రోడ్డున పడేసింది. ఇది మొత్తం ఉద్యోగుల్లో 5 శాతంగా ఉంది. గత సంవత్సరం 2024లోనూ గేమింగ్ విభాగం నుంచి సుమారు 2000 మందికి ఉద్వాసన పలికింది.

ఆర్థిక ఒత్తిళ్లు, మాంద్యం భయాలు, సరికొత్త టెక్నాలజీ అమలు వ్యూహాల నేపథ్యంలో ఈ 2025లోనూ గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థల్లో లేఆఫ్స్ ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తమ ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో పని చేస్తున్నామని గతంలో పలువురు టెకీలు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదన తెలియజేశారు. మందగమనం, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఇతర టెక్ కంపెనీల్లోనూ తొలగింపులు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

టిసిఎస్‌లో 5వేల ఉద్యోగాల కోత

- క్యూ3లో రూ.12,380 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ఐటి సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో భారీగా ఉద్యోగులు తగ్గారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 5,000 మంది ఉద్యోగాలకు కోత పెట్టారు. ఇదే విషయాన్ని ఆ సంస్థ స్టాక్ ఎక్స్చేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. దీంతో డిసెంబర్ ముగింపు నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,07,354గా నమోదయ్యింది. క్రితం క్యూ3లో కంపెనీ నికర లాభాలు 12 శాతం పెరిగి రూ.12,380 కోట్లుగా చోటు చేసుకున్నాయి. ఇంతక్రితం ఏడాది 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.11.058 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ3లో కంపెనీ మొత్తం ఆదాయం 5.6 శాతం పెరిగి రూ.63,973 కోట్లకు చేరింది. డిసెంబర్ త్రైమాసికం ఫలితాల సందర్భంగా ఒక్కో షేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్‌తో పాటు, రూ.66 చొప్పున స్పెషల్ డివిడెండ్ చెల్లించనున్నట్లు టిసిఎస్ తెలిపింది. దీనికి జనవరి 17న రికార్డు తేదీగా తీసుకోనున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 3న చెల్లింపులు జరుగుతాయని పేర్కొంది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో ప్రత్యక్ష పన్ను చెల్లింపులు

ముంబయి : తమ బ్యాంక్ ద్వారా ఇకపై ప్రత్యక్ష పన్ను చెల్లింపులు చేయవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. భారత ప్రభుత్వం తరపున ప్రత్యక్ష పన్ను వసూలు చేయడానికి తమకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) ఆదాయపు పన్ను పోర్టల్‌తో తమ ఏకీకరణ పూర్తయినట్లు తెలిపింది. డౌన్‌లోడ్ చేయగల చలాన్‌లు, సులభమైన చెల్లింపులు, తక్షణ చెల్లింపు నిర్ధారణలకు సులభంగా పొందటంతో పాటుగా బ్యాంక్ కస్టమర్‌లు ఇప్పుడు వారి ప్రత్యక్ష పన్నులను చెల్లించడం కోసం స్పష్టమైన, సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవం నుండి ప్రయోజనం పొందవచ్చని పేర్కొంది. పూర్తి సమాచారం కోసం తమ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని పేర్కొంది.

ఇమామి ప్రచారకర్తగా కార్తీక్ ఆర్యన్



కోల్‌కత్తా : ప్రముఖ ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల కంపెనీ ఇమామీ తన ఫెయిర్ అండ్ హ్యాండ్ సమ్‌కు బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ స్టార్ త్రోబ్ కార్తిక్ ఆర్యన్‌ను నియమించుకున్నట్లు వెల్లడించింది. అభివృద్ధి చెందుతున్న పురుష సౌందర్య ఉత్పత్తుల మార్కెట్‌లో తాము మరింత పటిష్టం కోసం సిద్ధంగా ఉన్నామని ఇమామీ లిమిటెడ్ వైస్ చైర్మన్ మోహన్ గోయెంకా తెలిపారు. 2005లో ప్రారంభించిన ఈ బ్రాండ్‌ను పునర్నామకరణం చేసినట్లు వెల్లడించారు. భారత్‌లో ఈ మార్కెట్ రూ.18,000 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.

ఎల్ఐసి బీమా సఖిలో 50వేల మంది నమోదు

న్యూఢిల్లీ : జీవిత బీమా సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ దిగ్గజ సంస్థ ఎల్ఐసి ఇటీవల మహిళలకు ఏజెంట్లుగా అవకాశం కల్పించడానికి ప్రారంభించిన బీమా సఖికి విశేష స్పందన లభిస్తోంది. నెల రోజుల్లోనే ఇందులో 50,000 పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని ఆ సంస్థ వెల్లడించింది. ఈ పథకంలో రిజిస్టర్ అయినటువంటి 52,511 మందిలో 27,695 మంది బీమా సఖిలకు పాలసీలను విక్రయించేందుకు నియామక పత్రాలు అందించినట్లు వెల్లడించింది. ఇప్పటికే 14,583 మంది పాలసీలను విక్రయించడం మొదలు పెట్టారని తెలిపింది. మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించడం, స్థిరమైన ఆదాయ ప్రోత్సాహకాలు అందించడం, ఆర్థిక అక్షరాస్యత పెంపొందించి, బీమాపై అవగాహనను కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపింది.

టాటా మోటార్స్ గ్లోబల్ అమ్మకాల్లో పెరుగుదల

న్యూఢిల్లీ : దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ అమ్మకాల్లో స్వల్ప వృద్ధి చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో అంతర్జాతీయంగా ఒక్క శాతం పెరుగుదలతో 3,41,791 యూనిట్ల టోకు విక్రయాలు చేసినట్లు గురువారం వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 1,39,829 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. గడిచిన క్యూ3లో జాగ్వర్ లాండ్ రోవర్ గ్లోబల్ విక్రయాలు 3 శాతం పెరిగి 1,04,427 యూనిట్లుగా చోటు చేసుకున్నాయని పేర్కొంది. వాణిజ్య వాహన అమ్మకాలు మాత్రం ఒక్క శాతం తగ్గి 97,535 యూనిట్లుగా నమోదయ్యాయి.